# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...








సంపుటి : 2 సంచిక : 327 మంగళవారం 30 జూలై 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## అగ్నివీరులపై ప్రకటనకు రెడీ

- రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ అభ్యంతరం
- "జాతీయ భద్రత అంశా చాలా సున్నితమైనది
- అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్సూరెన్స్ ఇచ్చారనే కానీ, ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వలేదు

## యూపీఏ ప్రభుత్వ నిర్ణయం వల్లే
# ఆదాయం పెరిగింది



- కావాలన్నది వాళ్లే.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లే..
- విద్యుత్ ఒప్పందాలపై సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..
- ఆనాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలి
- వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారు
- రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారు
- 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారు

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఐదవ రోజు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ జరుగుతుంది. విద్యుత్‌పై సభలో వాడి వేడిగా చర్చ జరుగుతోంది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయం లో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్ యాదాద్రి భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ వద్దని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎం - మిగతా3లో



## జీఎస్టీ స్కామ్‌పై అసెంబ్లీలో చర్చ

- మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ అరెస్టుకు రంగం సిద్ధం!
- కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌లో కీలక పరిణామం
- రూ.1400 కోట్ల స్కామ్‌పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తింపు
- ఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్‌కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయి
- ఆ గ్రూప్‌లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తింపు
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణలు

హైదరాబాద్

కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల స్కామ్‌పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కుంభకోణంలో ఇప్పటికే ఐదు - మిగతా3లో



## బీజేపీ మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది

- రాహుల్ గాంధీ ధ్వజం
- "బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది
- ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది
- దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు
- దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోంది
- ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



## శ్రీశైలం ప్రాజెక్టు మూడుగేట్ల ఎత్తివేత

- సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు
- భారీ వరదలకు ఇప్పటికే నిండిన ఆలమట్టి, జూరాల డ్యామ్‌లు
- భారీ వర్షాలకు కృష్ణానదికి పోటెత్తుతున్న వరద

## మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

- సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేల వినతి
- తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన తమ కమ్యూనిటీకి అవకాశం ఇవ్వాలి
- జనాభా పరంగా గణనీయ సంఖ్యలో ఉన్న తమకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలి



హైదరాబాద్

మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేలు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ టీ బ్రేక్ సమయంలో అడ్లూరి లక్ష్మణ్, కవంపల్లి సత్యనారాయణ, మందుల సామ్యేల్, లక్ష్మీ కాంతారావు, వేముల వీరేశం.. సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన తమ కమ్యూనిటీకి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. - మిగతా3లో

## రెండో విడత రుణమాఫీకి
# రంగం సిద్ధం

- ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్...
- గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.
- లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ
- రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు
- రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికం



హైదరాబాద్

తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది కూడా. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగస్టు 15 నాటి మొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని - మిగతా3లో



## మను భాకర్‌కు మంచి శిక్షణ ఇచ్చాం

- ఎలాంటి ఆర్థిక అవరోధాలు కలుగకుండా టాప్స్ పథకం కింద ఏర్పాట్లు చేశాం
- భాకర్ శిక్షణ కోసం దాదాపు రూ.2కోట్లు ఖర్చు చేశాం
- క్రీడలశాఖ మంత్రి మాండవీయ
- దేశం క్రీడల్లో పురోగతి సాధించేందుకు చిన్నారులు, యువతలోని ప్రతిభను గుర్తించాలి
- ప్రధాని మోదీ నిర్ణయించారు
- క్రీడలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- జాతీయ క్రీడలు నిర్వహించాలి
- అప్పుడే దేశం క్రీడల్లో పురోగమిస్తుంది

## కేసీఆర్ వల్లే.. రేవంత్ రెడ్డికి పదవులు

- సీఎం రేవంత్ రెడ్డి మీద హరీశ్ రావు ఆరోపణలు...
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం
- బీఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల మీద అని ఆరోపణ
- హరీశ్ రావు అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అని విమర్శ
- జైపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హతలేని వ్యక్తి హరీశ్ రావు అని మండిపాటు
- తెలంగాణ రాకపోయి ఉంటే రేవంత్ రెడ్డి ఇంకా చంద్రబాబుతోనే ఉండేవారు
- రేవంత్ పీసీసీ చీఫ్ అయినా... సీఎం ఐనా కేసీఆర్ పుణ్యమేనని వ్యాఖ్య
- నాడు ఉద్యమకారులపైకి రేవంత్ రెడ్డి రైఫిల్‌తో దాడికి వెళ్లాడని ఆరోపణ
- కేసీఆర్ తెలంగాణనుసాధించడం వల్లే రేవంత్ రెడ్డికి పదవులు వచ్చాయని వ్యాఖ్య

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద హరీశ్ రావు అనేక ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విజయరమణారావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి సభను డైవర్ట్ చేస్తున్నారనడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల మీద అని ఆరోపించారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డలలో బుంగలు ఏర్పడి పగుళ్లు వస్తే సందర్శనకు ఎవరినీ అనుమతించలేదన్నారు. హరీశ్ రావు అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హతలేని వ్యక్తి హరీశ్ రావు - మిగతా3లో



# బీజేపీ మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది

లోక్‌సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. "బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్య తరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది" అని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ట్యాక్స్ టెర్రరిజం

రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని



అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదాని లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు.

### ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి

కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు.

### బీజేపీ ఎంపీల అభ్యంతరం

ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు.

## అగ్నివీరులపై ప్రకటనకు రెడీ..

**న్యూఢిల్లీ:** అగ్నివీర్ 'చక్రాయుధం'లో యువత చిక్కుకున్నారని, అగ్నివీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ, అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పుడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.



"జాతీయ భద్రత అంశా చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు అదేశిస్తే అప్పుడు అగ్నివీర్ సోల్జర్స్ అంశంపై సభలో ప్రకటన చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరుల నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూకశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్సూరెన్స్ ఇచ్చారనే కానీ, ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు.

### బీజేపీ 'చక్రాయుధం'

దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు చిక్కుకున్నారని అన్నారు. పద్మవ్యూహం కమలాకారంలో ఉంటుందన్నారు. కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, రైతులు భయపడుతున్నారని, అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోదీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ..." మీరు కోరితే ఎన్ఎస్ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను" అని అన్నారు.

# మను భాకర్‌కు మంచి శిక్షణ ఇచ్చాం

పారిస్ వేదికగా ఆదివారం జరిగిన ఒలింపిక్స్‌లో పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత స్టార్ షూటర్ మను భాకర్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నది. ఒలింపిక్స్‌లో పతకం నెగ్గి తొలి భారతీయ మహిళా షూటర్‌గా చరిత్రకెక్కింది. అయితే, మను భాకర్ విజయం కేంద్రం నేతృత్వంలోని ప్రారంభించిన ఖేలో ఇండియా కార్యక్రమం ఫలితమేనని కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు. ఈ సందర్భంగా మను భాకర్‌ను ఆయన అభినందించారు. ఆమె భారత్‌కు పతకాన్ని సాధించందన్న ఆయన.. ఖేలో ఇండియాలో భాకర్ శిక్షణ పొందినట్లు తెలిపారు. దేశం క్రీడల్లో పురోగతి సాధించేందుకు చిన్నారులు, యువతలోని ప్రతిభను గుర్తించాలని ప్రధాని మోదీ నిర్ణయించారన్నారు. క్రీడలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి, జాతీయ క్రీడలు నిర్వహించాలని.. అప్పుడే దేశం క్రీడల్లో పురోగమిస్తుందన్నారు. అందుకే బడ్జెట్‌లో ఖేలో ఇండియాకు రూ.900 కోట్లకుపైగా కేటాయించారన్నారు. ఒలింపిక్స్ క్రీడలకు ముందు మను భాకర్ ప్రధానిని కలిసిన సమయంలో ఖేలో ఇండియా కార్యక్రమం తనలాంటి చాలామంది క్రీడాకారులను ముందుకు తీసుకెళ్లేందుకు సహాయపడుతుందని చెప్పినట్లుగా తెలిపారు. ఖేలో ఇండియాలో రెండు ముఖ్యమైన భాగాలున్నాయని.. కీర్తి ప్రాజెక్టు ద్వారా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లోని ప్రతిభను గురించి వారికి సరైన శిక్షణ, వసతి కల్పించడంతో పాటు అవసరమైన ఖర్చులను చూసుకుంటున్నామన్నారు. క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించాక టార్గెట్ ఒలింపిక్ పోడియం ప్రోగ్రామ్‌లో చేర్చి.. అంతర్జాతీయ ఆడే అవకాశాలు కల్పించడంతో పాటు కోచ్‌ల నేతృత్వంలో శిక్షణ లభిస్తుందన్నారు. మను భాకర్‌కు మంచి శిక్షణ ఇచ్చామని.. ఎలాంటి ఆర్థిక అవరోధాలు కలుగకుండా







టాప్స్ పథకం కింద ఏర్పాట్లు చేశామన్నారు. భాకర్ శిక్షణ కోసం దాదాపు రూ.2కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. శిక్షణ కోసం జర్మనీ, స్విట్జర్లాండ్‌కు పంపారన్నారు. ఆమె కోరుకున్న కోచ్‌ను నియమించుకోవాల్సిన అవసరం ఉందని.. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా క్రీడాకారులందరికీ ఈ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఆటగాళ్లతోపాటు వ్యక్తిగత కోచ్‌లను పంపాలన్న నిర్ణయాన్ని మంత్రి సమర్థించారు. ఇంతకుముందు జట్టు సహాయక సిబ్బంది, కోచ్‌లకు ఆటగాళ్లతో ప్రయాణించడానికి పరిమిత సౌకర్యాలు ఉండేవని.. ఈ సారి ఆటగాళ్లతో పాటు వారి వ్యక్తిగత కోచ్‌లను పంపాలని నిర్ణయించామన్నారు. ఆటగాళ్లు బాగా రాణిస్తే దేశ నైతిక స్థయిర్యం కూడా పెరుగుతుందని, మన ఆటగాళ్లు దేశం గర్వించేలా చేస్తారన్న నమ్మకం నాకుందని పేర్కొన్నారు.

## ఢిల్లీలో వరదల వల్ల విద్యార్థుల మృతి... సీజేఐకి సివిల్స్ విద్యార్థి లేఖ



వరదల కారణంగా ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతి నేపథ్యంలో, వారి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. సివిల్స్ విద్యార్థి అవినాశ్ దుబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యను అభ్యసించడం తమ ప్రాథమిక హక్కు అన్నారు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం అవసరమన్నారు. అప్పుడే నిరభ్యంతరంగా చదువుపై దృష్టి సారించగలమని... దేశ అభివృద్ధిలో భాగస్వాములం కాగలమన్నారు. తమతో పాటు పరిసర ప్రాంతాల్లోని పేలవమైన మౌలిక సదుపాయాల గురించి వెల్లడించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు కురిసినప్పుడల్లా ఢిల్లీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా బేస్‌మెంట్లను లైబ్రరీలుగా మార్చారన్నారు. అందుకే ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు. తామంతా నరకంలో జీవిస్తున్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్



మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురిపై సీబీఐ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 25న పొడిగించిన విషయం తెలిసిందే. కేసు విచారణ ఆగస్టు 8న జరుగనున్నది. తిహార్ జైలు నుంచి కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. తిహార్ జైలులోనే కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. సీఎం కేజ్రీవాల్‌తో పాటు మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరు నేతలకు జూలై 31 వరకు రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 31 వరకు కస్టడీని పొడిగించింది. ఇంతకు ముందు జూలై 12న సీబీఐ విచారిస్తున్న ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ నెల 25 వరకు జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు హాజరుపరుచగా.. కస్టడీని ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

## మహారాష్ట్ర మరో మణిపూర్ కావచ్చన్న పవార్.. తప్పుపట్టిన బీజేపీ

**ముంబై:** మహారాష్ట్రలో హింస తలెత్తేందుకు అవకాశాలున్నాయంటూ ఎన్‌సీపీ-ఎస్‌పీ చీఫ్ శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తప్పుపట్టింది. శరద్ పవార్ వంటి సీనియర్ నేత నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వెలువడతాయని తాము ఊహించలేదని బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్‌కులే అన్నారు. మహారాష్ట్రలో హింస, కుల ఘర్షణలు చోటు చేసుకోవచ్చని శరద్ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని, రాష్ట్రానికి 40 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి నుంచి ఇలాంటి మాటలు తాను ఊహించలేదని చెప్పారు.

శరద్ పవార్ ఏమన్నారు?

శరద్ పవార్ ఆదివారంనాడు ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, అక్కడ హింసను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. మహారాష్ట్రలో కూడా మరాఠా రిజర్వేషన్ల కోసం నిరసనలు జరుగుతున్నాయని, మణిపూర్ తరహాలోనే ఇక్కడ కూడా హింసాత్మక ఘటనలు తలెత్తే అవకాశా లున్నాయని అన్నారు. అయితే ఎందరో మహనీయులు మహారాష్ట్రలో సామరస్యాన్ని పొంపొందించేందుకు కృషి చేసినందున అలాంటి ఘటనలు జరక్కపోవచ్చని అన్నారు. రిజర్వేషన్ల అంశంపై మరాఠా, ఓబీసీ కమ్యూనిటీల మధ్య అసంతృప్తులు పెరుగుతున్నందున మరాఠా యాక్టివిస్ట్ మనోజ్ జారంగే పాటిల్, ఓబీసీ నేతలతో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు.

### దిగజారుడు రాజకీయాలు వద్దు..

కాగా, పవార్ వ్యాఖ్యలపై చంద్రశేఖర్ బావన్‌కులే స్పందిస్తూ, మహారాష్ట్ర ప్రజలు హింసను ప్రోత్సహించరని, పవార్‌కు ఆ అవిషయం తెలిసినప్పటికీ దిగజారుడు రాజకీయాలను ఆయన కోరుకుంటున్నారని అన్నారు.


## స్వలింగ వివాహాలపై నిషేధం విధించాలి



దేశంలో స్వలింగ వివాహాలు, సహజీవనం లాంటి అనాచారాలపై నిషేధం విధించాలని ఐదు రాష్ట్రాలకు చెందిన పెద్ద మనుషులతో కూడిన ఖాప్ పంచాయతీ డిమాండ్ చేసింది. హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 300 మంది పెద్ద మనుషులు హర్యానాలోని జింద్‌లో సమావేశమై ఈ మేరకు తీర్మానం చేశారు. కేంద్ర సర్కారు తమ డిమాండ్‌లను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని పంచాయతీ పెద్దలు హెచ్చరించారు. సహజీవనం, స్వలింగ వివాహాల వంటివి సంప్రదాయాలు, సామాజిక విలువలను నాశనం చేస్తున్నాయని ఖాప్ పంచాయతీ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రేమ వివాహాలపై మాత్రం తమకు అభ్యంతరం లేదని చెప్పారు. పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహాలు చేసుకోవడాన్ని తాము అంగీకరిస్తామని తెలిపారు. స్వలింగ సంభోగాన్ని జంతువులు కూడా ఇష్టపడవని, అలాంటిది మనుషుల్లో స్వలింగ వివాహాలు దారుణమని మండిపడ్డారు. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించడం వల్ల కుటుంబాలకు కుటుంబాలే చిన్నాభిన్నమవుతున్నాయని ఖాప్ పంచాయతీ పెద్దలు తెలిపారు. సహజీవనం కూడా సంసారాలను పాడు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా సహజీవనం వల్ల మహిళల పరిస్థితి దారుణంగా మారిందని.. కొన్ని కుటుంబాల్లో తల్లిదండ్రులు, భర్తలు, సోదరులే మహిళలను పరాయి వ్యక్తులతో శృంగారం చేయాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. అదేవిధంగా ఒకే గోత్రానికి చెందని వ్యక్తుల మధ్య వివాహాలు కూడా మంచివి కావని ఖాప్ పంచాయతీలో పెద్ద మనుషులు అభిప్రాయపడ్డారు. ఒక గోత్రానికి చెందిన వ్యక్తుల మధ్య వివాహాలు జరిగితే పిల్లలు అంగవైకల్యంతో జన్మించే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. సహజీవనం, స్వలింగ వివాహాలపై నిషేధం విధించాలని.. ఈ మేరకు చట్టసవరణ చేయాలని కోరుతూ తాము ప్రధాని నరేంద్రమోదీని, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని కలుస్తామని, అయినా తమ డిమాండ్‌లు నెరవేరకపోతే భారీ ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# సోరెన్ కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసే శక్తుల కుట్ర బహిర్గతం : హేమంత్ సోరెన్

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ల్యాండ్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు ఆ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సవాల్ చేస్తూ.. ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. హైకోర్టు నిర్ణయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. జార?ండ్ ముఖ్యమంత్రిగా ఉన్న హేమంత్ సోరెన్‌ను భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జనవరి 31న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ వ్యవహారంపై జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ స్పందించారు. సోరెన్ కుటుంబ ప్రతిష్టను మసకబార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, ఇందుకు పలు మార్గాల్లో ప్రయత్నాలు చేపట్టారని అన్నారు. తమ కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసే లక్ష్యంతో వారు తన విలువైన సమయంతో పాటు ప్రజల సమయాన్నీ వృధా చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయస్థానమే అత్యున్నతమైనదని, ఇవాళ కోర్టు సరైన తీర్పు వెలువరించిందని అన్నారు. ఇక ఎలాంటి చీకట్లూ లేవని, కానీ కొందరు కోర్టు సమయాన్ని వృధా చేస్తూ సమాజం కోసం పనిచేసే గొంతులను మూగబోయేలా చేసేందుకు అనవసరంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. తమ గొంతు నొక్కేందుకు వారి అధికారాలనూ దుర్వినియోగం చేస్తున్నారని, ఈరోజు న్యాయస్థానం తీర్పు ఈ విషయాలన్నింటినీ తేటతెల్లం చేస్తోందని చెప్పారు.



# రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. రేపే(మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.



**తొలి విడతలో ఇలా...**

మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# జీఎస్టీ స్కామ్‌పై అసెంబ్లీలో చర్చ..

-మొదటిపేజీ తరువాయి

మందిపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఆధారాలను సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారులు కార్యకలాపాల వివరాలను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను కూడా పక్కదారి పట్టినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్‌కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని.. ఆ గ్రూప్‌లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణా బేవరెజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ ట్యాక్స్‌కు వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం. మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తించారు. ఈ కేసులో మరికొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో చర్చ తర్వాత అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌పై సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ -5 నిందితుడిగా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సీఎస్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుపై కేసు నమోదు అయ్యింది. సీసీఎస్‌లో కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కనూరి ఫిర్యాదు మేరకు కేసు ఫైల్ అయ్యింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణల వచ్చాయి. నకిలీ ఇన్వైస్‌లు సృష్టించి నిందితుడు మోసాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదాపు 75 కంపెనీలు అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. లబ్ది పొందిన కంపెనీల జాబితాలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఫోరెన్సిక్ అడిట్‌లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. మాజీ సీఎస్ సోమేష్ సూచనలతోనే సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్ పాల్పడ్డ నిందితులపై ఐపీసీ 406,409,120%దీ% ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. త్వరలో అధికారులకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

# కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డికి పదవులు

-మొదటిపేజీ తరువాయి

అని విమర్శించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు పొందిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో అఘాయిత్యాలు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి భూపాలపల్లిలో కనీసం ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేదని మరో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. విద్యుత్ రంగంలో క్లర్క్‌గా పని చేసిన వ్యక్తిని సీఎండీగా చేసి ఛత్తీస్‌గఢ్‌తో కరెంట్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు.

పదేళ్ల పాటు పోలీస్ వ్యవస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఎమ్మెల్యే నాగరాజు మండిపడ్డారు. అనవసరంగా పోలీస్ శాఖ మీద దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు. జగదీశ్ రెడ్డి యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ పూర్తి చేయలేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ విమర్శించారు. ఈ ప్రాజెక్టుల అంచనాలను వేలకోట్లు పెంచారన్నారు.

రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అయినా... ముఖ్యమంత్రి అయినా అది కేసీఆర్ పుణ్యమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రకటన వెనక్కిపోతే ఆరోజు తాము రాజీనామా చేశామని, రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆరోజు బలిదానాలు జరిగాయన్నారు. అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందన్నారు.

కేసీఆర్‌లా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. తమ పార్టీ అధినేత దీక్షతో తెలంగాణ వచ్చిందన్నారు. 14 ఏళ్ల ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎప్పుడూ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ రెడ్డి ఇంకా చంద్రబాబుతో ఉండేవారన్నారు. నాడు ఉద్యమకారులపై రైఫిల్‌తో దాడికి వెళ్లాడని ఆరోపించారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్‌ను తానే అని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధించడం వల్లే రేవంత్ రెడ్డికి పదవులు వచ్చాయన్నారు.



జైపాల్ రెడ్డి పెద్ద తెలంగాణవాది తాను చిన్న తెలంగాణవాది అంటూ రేవంత్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా? కానీ కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారని చెప్పారు. రాష్ట్రం ఏర్పడుతుందని తెలిశాకే రేవంత్ రెడ్డి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ముఖ్యమంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదన్నారు. మరి ఆ పార్టీ పని అయిపోయిందా? తాము రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే ఆ పార్టీ పని అయిపోయిందా? అని ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవలేదని... అప్పుడు ఆ పార్టీ పని అయిపోయిందా? ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడింది... కాంగ్రెస్ అందులో గెలిచిన సీట్లు 99 అన్నారు. బీఆర్ఎస్ పార్టీకీ మంచి రోజులు వస్తాయని... అధికారం చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డి తప్పుడు రిపోర్టులు చదివారు**

మేడిగడ్డ సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు చెప్పినట్లుగా గత మూడు సమావేశాల్లో రేవంత్ రెడ్డి తప్పుడు రిపోర్టులు చదివారని హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వం డిఫెన్స్‌లో పడగానే ఓ కాగితం తెచ్చి చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మోటార్లకు మీటర్లపై కూడా అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. పోతిరెడ్డిపాడును దగ్గరుండి బొక్క పెట్టించారని ఆరోపిస్తున్నారని... ఉమ్మడి రాష్ట్రంలో తాము రాజీనామా చేసిన తర్వాతనే పోతిరెడ్డిపాడుకు జీవో విడుదలైందని తెలిపారు. పులిచింతల ప్రాజెక్టు, నక్సలైట్లతో చర్చలు తెలంగాణ ప్రయోజనాల కోసం ఆనాడు 2005లో మంత్రి పదవులను వదులుకున్నామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ ఎల్ఆర్ఎస్ ఉచితంగానే చేయాలని గతంలో కోర్టులో కేసు వేశారని... కానీ ఇప్పుడేమో డబ్బులు వసూలు చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హరీశ్ రావు అన్నారు. ఈ ధరలను ఏకంగా రూ.14 వేల నుంచి రూ.18 వేలకు పెంచి వసూలు చేద్దామని భావిస్తున్నారన్నారు.

## మల్లన్న సన్నిధిలో తెలంగాణ హైకోర్ట్ జస్టిస్.. ఏపీ డీజీపీ ప్రత్యేక పూజలు..!



శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈ వీ వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆర్కే మీనా దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున శ్రీకృష్ణరాయ గోపురం వద్దకు చేరుకున్న వారికి దేవస్థానం ఈఓ పెద్దిరాజు, అర్చక, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ ఈవీ వేణుగోపాల్, ఆర్కేమీనాలు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకాలు, కుంకుమార్చనలు చేసుకున్నారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేయించారు. స్వామి వారి చిత్రపటం, ప్రసాదం, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓ పెద్దిరాజుతోపాటు ఆలయ అధికారులు, శ్రీశైలం వన్ టౌన్ సీఐ ప్రసాద్ రావులు పాల్గొన్నారు.

## మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

జనాభా పరంగా గణనీయ సంఖ్యలో ఉన్న తమకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని కోరుతున్నారు.



**సీఎం దృష్టికి వికారబాద్-కృష్ణా రైల్వే రూట్ మ్యాచ్..**

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్‌ను రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ వివరించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రూ.3,500 కోట్లతో 145 కి.మీ పొడవుతో ఏర్పాటు చేయనున్న ఈ రైల్వే లైన్ రూట్ మ్యాప్‌పై సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**అసెంబ్లీలో విద్యుత్ సమస్యపై మాట్లాడిన సీఎం..**

అంతకుముందు ఇవాళ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్ యాదాద్రి భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని మండిపడ్డారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ వద్దని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని అన్నారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు మూడుగేట్ల ఎత్తివేత..

**శ్రీశైలం :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానదికి వరద పోటెత్తుతున్నది. భారీ వరదలకు ఇప్పటికే ఆలమట్టి, జూరాల డ్యామ్‌లు నిండుకున్నాయి. దీంతో వరదను దిగువకు వదలగా.. శ్రీశైలానికి వరద నీరుపోటెత్తింది. ఈ క్రమంలో శ్రీశైలం జలాశయం అధికారులు సోమవారం మధ్యాహ్నం ప్రాజెక్టు మూడుగేట్లను ఎత్తివేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన 6, 7, 8 గేట్లను పది అడుగుల మేర ఎత్తగా.. 81వేల క్యూసెక్కుల వరద స్పిల్‌వే మీదుగా నాగార్జున సాగర్ వైపు పరుగులు తీస్తున్నది. డ్యామ్ మూడుగేట్లను కర్నూల్ చీఫ్ ఇంజినీర్ కబీర్ భాషా ఎత్తగా.. అంతకు ముందు అధికారులు కృష్ణమ్మకు అధికారులు పూజలు చేశారు. ప్రస్తుతం ఒక్కో గేట్ నుంచి 27వేల క్యూసెక్కుల నీరు దిగుకు వెళ్తున్నది.



## యూపీఏ ప్రభుత్వ నిర్ణయం వల్లే ఆదాయం పెరిగింది

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు. ఆనాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల ఫ్రాడ్ జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ జనాభా ప్రకారం ఆస్తులు.. అప్పుల పంపకం జరిగిందన్నారు. ఛత్తీస్గఢ్, జార?ండ్ ఏర్పాటు సమయంలో ఉత్పత్తి చేసే సంస్థలు కొత్త రాష్ట్రంలో.. వినియోగం మహారాష్ట్రకు వెళ్ళడంతో తీవ్ర సంక్షోభం ఎదుర్కొందన్నారు. మాజీ సీఎం అసెంబ్లీలో కట్టే పట్టుకొని విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటుంది అని చెప్పారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన జరగాలని అలా అయితే తెలంగాణ ఇబ్బంది ఉండదు అని చెప్పారన్నారు. విభజన చట్టంలో, బిల్లులో లేని.. స్పీకింగ్ ఆర్డర్ జైపాల్ రెడ్డి విద్యుత్‌కు సంబంధించిన ఇప్పించడం జరిగిందన్నారు. జైపాల్ రెడ్డి కృషితో 53.64 శాతం తెలంగాణకు విద్యుత్ వాటా ఇప్పించారన్నారు.

# ముదిరాజ్ పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు : నీలం మధు ముదిరాజ్

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం మొయినాబాద్ అజీజ్ నగర్ పీవీ కన్వెన్షన్'లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయనతో పాటు మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి హాజరై ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజ్ పక్షపాతి అని ఎన్నికలకు ముందు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన విధంగానే మాటకు కట్టుబడి ముదిరాజ్ కార్పొరేషన్ తో పాటు 16 కుల సంఘాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా విదేశాలకు చదువుల కోసం వెళ్లే ముదిరాజ్ విద్యార్థులకు ఆర్థికంగా సహాయం అందడంతోపాటు వృత్తి నైపుణ్యమున్న ముదిరాజ్ సోదరులు వ్యాపారాలను ప్రారంభించడానికి కావలసిన రుణ సదుపాయము అందుబాటులోకి వస్తుందన్నారు. త్వరలో ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ తో పాటు తాను ముఖ్యమంత్రిని కలిసి ముదిరాజ్ కార్పొరేషన్ కు అధిక నిధుల కేటాయింపు కోసం ప్రయత్నం చేస్తామన్నారు. అలాగే కోకా పేట లో ముదిరాజ్ సంఘానికి కేటాయించిన ఐదు ఎకరాల స్థలం కొందరి వ్యక్తుల పేర్ల మీద నుంచి ముదిరాజ్ సంఘం పేరుపైనకు మార్చి భవన నిర్మాణానికి రూ.100 కోట్లు



కేటాయించేలా బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ జగన్మోహన్, ప్రొఫెసర్ దినేష్ కుమార్, వర లక్ష్మి, చోపారి శంకర్, ఆంధ్య బాబయ్య,అల్లదుర్గం సురేష్, పులి దేవందర్,డి ఎల్ పాండు, బట్టు విఠల్, గుండ్లపల్లి శ్రీనివాస్, అల్లుడు జగన్, ముదిరాజు సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## తాన్య సోని'కి నివాళులు అర్పించిన డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**వాస్తవ నేస్తం,మంచిర్యాల:** ఢిల్లీలో చదువుతున్న తాన్య సోని అకస్మాత్తుగా వచ్చిన వరదల్లో మృతి చెందడంపై విచారణ వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మృత్యువాత పడిన ముగ్గురు చిత్రపతలకి పులా మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ-1 గనిలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కూతురు తాన్య సోని సివిల్స్ కోచింగ్ కోసం ఢిల్లీ వెళ్లి కోచింగ్ సెంటర్ బిల్డింగ్ సెల్లర్లో అకస్మాత్తుగా వచ్చిన వరద నీటిలో చిక్కుకొని మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లర్'లో స్టడీ సెంటర్ నిర్వహించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, దీనికి ఢిల్లీ ప్రభుత్వమే బాధ్యత వహించి వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



# అడ్డదారులు తొక్కుతున్న అంబులెన్స్

**నిజామాబాద్ :** అత్యవసర సమయాల్లో రోగుల ప్రాణాలు కాపాడాల్సిన అంబులెన్స్‌లు అడ్డదారులు తొక్కుతున్నాయి. పేషెంట్‌లు లేకున్నా సైరన్ మోగిస్తూ అడ్డదిడ్డంగా ట్రాఫిక్‌లో దూసుకుపో తున్నాయి. జనాన్ని రవాణా చేస్తూ డ్రైవర్లు సొమ్ము చేసుకుంటు న్నారు..కుయ్..కుయ్‌మంటూ సైరన్ మోగించు కుంటూ రయ్‌రయ్‌నా దూసుకుపోయే అంబులెన్స్‌లు చూస్తే వాహనదా రులు ఎవరైనా పక్కకు తప్పుకుని దారి ఇస్తారు. ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు మానవత్వం చాటుకుంటారు. అయితే దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు రెచ్చిపోతున్నారు. అవసరం ఉన్నా లేకపోయినా సైరన్‌లు మోగించుకుంటూ స్పీడ్‌గా దూసుకెళు తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కూడా ఆగకుండా అడ్డదారుల్లో వెళ్లిపోతున్నారు. నిజంగా ఎవరికైన అత్యవసర పరిస్థితి ఉందేమో అనుకుంటే పొరబడినట్లే..తీరా వెళ్లి చూస్తే అందు లో ఉండేది ప్రయాణికులు మాత్రమే. అంబులెన్స్ డ్రైవర్లు వాటిని షటిల్ ట్రిప్పులుగా ఉపయోగించడం చూసి పోలీసులే ఆశ్చర్యపోయారు. పైగా రోగులు ఉన్నప్పుడు మాత్రమే వినియోగించాల్సిన సైరన్‌లు ఇష్టానుసారం వాడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పడినప్పుడు అడ్డదారుల్లో దూసుకుపోతూ ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. కొందరు డ్రైవర్లు అంబులెన్స్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్‌వినియోగిస్తూ... లోపల ఎవరు ఉన్నారో కనిపించకుండా జాగ్రత్తలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో మాత్రమే సైరన్ వినియోగించాల్సి ఉన్నా....ఇష్టానుసారం అంబులెన్స్‌లు సైరన్‌లు వినియోగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం సైరన్ వేయాలంటే ముందుగా ఆ స్టేషన్ పరిధిలోని పోలీసులకు తెలియజేయాలి.అప్పుడు పోలీసులే గ్రీన్‌సిగ్నల్ ద్వారా ట్రాఫిక్ క్లియర్ చేస్తారు. కానీ ఏ అంబులెన్స్ డ్రైవర్ ఈ నిబంధన పాటించడం లేదు. వాహనంలో ఆక్సిజన్ సిలిండర్‌తోపాటు నర్సు, అనుభవం ఉన్న వైద్యుడు ఉండాలి కానీ ఏ అంబులెన్స్‌లో ఇలాంటి సౌకర్యాలు మచ్చుకైనా కనిపించవు. లైసెన్స్ కలిగిన నిపుణుడైన డ్రైవర్ ఉండాలి. కానీ లైసెన్స్ లేని డ్రైవర్లు, పర్మిట్ లేని వాహనాలతో రోడ్డెక్కి ప్రజల ప్రాణాలతో



చెలగాడటం అడుతున్నారు. అటు ప్రయాణికులు సైతం తొందరగా వెళ్లొచ్చన్న భావనతో అంబులెన్స్‌లు ఎక్కేందు?క మొగ్గు చూపుతున్నారు. టోల్‌గేట్లు వద్ద సైతం వీటిని అడ్డుకోవడం ఉండదు. ప్రత్యేక లైన్‌లో వేగంగా దూసుకుపో తాయి. అంబులెన్స్‌లను ఇప్పుడు ఎవరూ పేషంట్లుకు వినియో గించడం లేదు. ఎక్కువశాతం మృతదేహాలను తరలించేందుకే వినియోగిస్తున్నారు. అలాంటి సమయంలో సైరన్ వేయకూ డదన్న నిబంధనలు ఉన్నా...అంబులెన్స్ డ్రైవర్లు సైరన్ మోగిం చుకుంటూ ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఆస్పత్రులకు సంబంధించిన సేవలు మాత్రమే వినియోగిం చాల్సి ఉన్నా దీన్ని ట్యాక్సీలాగా వాడేస్తున్నారు.ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్, మెదక్ మార్గాల్లో ఇలాంటి వాహనాలు ఎక్కువగా సంచరిస్తున్నాయన్న సమాచారం మేరకు పోలీసులు నిఘాపెట్టారు. వారంరోజుల్లో 30కి పైగా నకిలీ అంబులెన్స్‌లు గుర్తించారు. వీటిల్లో కొన్నింటికి అసలు పర్మిట్ లేవు, డ్రైవర్లకు లైసెన్స్ లేదు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. సైరన్ మోగించుకుంటూ రాంగ్‌రూట్‌లో వెళ్తున్న కొందరు డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు . మరోసారి నిబంధ నలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. ఆస్పత్రుల యాజమాన్యం సైతం అంబులెన్స్ డ్రైవర్ల కదలికలపై కన్నేసి ఉంచాలని హెచ్చరించారు. నిపుణులైన, నమ్మకమైన వారినే డ్రైవర్లుగా నియమించుకోవాలని సూచించారు.

## సమ్మక్క, సారాలమ్మ పూజారుల మృతి వెనుక మిస్టరీ

**వరంగల్ :** ప్రత్యేకంగా గుడి అంటూ ఉండదు. ఆకర్షణీయంగా దేవతా మూర్తి కనిపిం చదు. గొప్పగా చెప్పుకోవడానికి ఆలయ ప్రాకారాలు ఉండవు. ఘనతను వివరించేందుకు విశాలమైన నిర్మాణాలు ఉండవు. ఉన్నదల్లా ఒక్కటే నిలువెత్తు భక్తి.. నిలువెత్తు బంగారం ఇస్తే కాపాడుతుందనే నమ్మకం. అమ్మలగన్న అమ్మ.. చల్లగా చూస్తుందనే భరోసా. అందుకనే ఎక్కడో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తాడ్వాయి మండలంలోని దట్టమైన చిలుకల గుట్ట ప్రాంతంలో కొలువైన సమ్మక్క సారలమ్మకు ఇంతటి ఖ్యాతి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి నెలలో మహా జాతర అంగరంగ వైభవంగా జరుగుతుం ది. దేశం నలుమూలాల నుంచి భక్తులు సమ్మక్క సారలమ్మ దగ్గరికి వస్తుంటారు. గద్దలపై ఉన్న అమ్మవార్లను దర్శించుకుని పునీతులవుతుంటారు.సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో పూజలు పూర్తి ఆదివాసి సంప్రదాయం ప్రకారం జరుగుతాయి. ఈ పూజలను సమ్మక్క వంశీయులు నిర్వహిస్తుంటారు. సమ్మక్క ? సారలమ్మ కొలువై ఉన్న భరిణెలను చిలుకల గుట్ట నుంచి పూజారులు తీసుకొస్తుంటారు. ఆళ్లపల్లి నుంచి పగిడిద్దరాజు పగిడెలను ఆరం వంశీయులు తీసుకొస్తుంటారు. సమ్మక్క ఆగమనానికి ముందు పగిడిద రాజు పగిడెను ప్రతిష్టిస్తారు. ఆ తర్వాత రోజు సమ్మక్క గద్దల మీదికి వస్తుంది. ప్రపంచంలో ఎక్కడా కూడా ఈ తరహా సంస్కృతి ఉండదు. సమ్మక్క ఆగమనానికి సంకేతంగా ప్రకృతి కూడా పరవశిస్తుంది. ఆకాశం ఒక్కసారిగా మేఘవృతం అవుతుంది.. అప్పటిదాకా ఉన్న చలి వాతావరణం కాస్త గంభీరంగా మారిపోతుంది.. అయితే ఇంతటి క్రతువులు నిర్వహించే ఆదివాసి పూజారులు ఎక్కడ కూడా తమ నిష్ట ను కోల్పోరు. పైగా నిత్యం సమ్మక్క నామస్మరణ చేస్తూ.. భక్తి పారవశ్యాన్ని ప్రదర్శిస్తుంటారు.అయితే సమ్మక్క నామస్మరణతో నిత్యం ఉండే మేడారం పూజారులు వరుసగా కన్నుమూయడం ఆందోళన కలిగిస్తోంది. ఒకరి వెనుక ఒకరు చనిపోతుండడం భక్తులనుగ్రాఃంతికి గురి చేస్తోంది. ఇటీవల సమ్మక్క ప్రధాన పూజారి మల్లెల ముత్తయ్య కన్నుమూశారు. ఆయన చనిపోయి కొద్ది రోజులు కూడా కాకముందే సారాలను పూజారి కాక సంపత్ కూడా మృతి చెందాడు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన సంపత్.. ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. పలు ఆస్పత్రులలో చికిత్స పొందినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఆరోగ్య పరిస్థితి విషమించి అతడు మృతి చెందాడు.. ఇక ఇటీవల సమ్మక్క ప్రధాన పూజారి మల్లెల ముత్తయ్య కూడా అనారోగ్యంతో మృతి చెందాడు.

## తొర్తి ఈత వనంలో వన మహోత్సవం



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండలంలోని తొర్తి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు తమ ఈత వనంలో సోమవారం ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బత్తుల చిన్న గంగారాం, మాజీ సర్పంచ్ నవీన్ లు మాట్లాడుతూ.. నాటిన మొక్కలను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి మొక్కలే నాటి వృక్షాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్, నారాగౌడ్, సుమన్ గౌడ్, క్షేత్ర సహాయకుడు రామరాజు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీ దాది గూడెం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా అనేక సంవత్సరాల నుంచి వర్షం పడితే అమ్మవారి గుడి మొత్తం జల మాయమై బోనాలకు ఆటంకాలు ఏర్పడుతుందని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ దృష్టికి దాది గూడెం గ్రామ ప్రజలు తీసుకెళ్లాగా వెంటనే స్పందించిన రవీందర్ గౌడ్ పైపుల మరమ్మత్తుతో ఏళ్ల తరబడి సమస్యకు దారి చూపించడంతో దాది గూడెం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుండి బోనాల పండుగ సందర్భంలో చినుకు బడితే చిత్తడిగా మారి బురదగా గుడి ప్రాంగణం మొత్తం బురదమయంగా మారుతుండే అలాంటి సమస్యకు పరిష్కారం చూపించిన మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.


## బొల్లారం పబ్లిక్ స్కూల్'లో బోనాల వేడుకలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలోని పబ్లిక్ స్కూల్లో బోనాల పండుగ ఉత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. బోనాలతో ప్రకృతిని పూజించడంమన సంప్రదాయమన్నారు. సందర్భానుగుణంగాఅద్భుత కార్యక్రమాలనురూపకల్పన చేస్తున్న ప్రిన్సిపల్ ప్రభుగారిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి దంపతులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులుచేసిన బోనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుతల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పటాన్ చెరు పట్టణంలో బోనాల ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువనాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బోనాల పండుగను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆయన అమ్మవార్లకు మొక్కుకున్నారు. పటాన్‌చెరు పట్టణంలో జీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అమ్మవారి పలారం బండి మరియు బండ్లగూడా గ్రామంలో తొట్టెల ఉరగింపు కార్యక్రమంలో ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మరియు బీఆర్ఎస్ యువనాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com